# సీమెన్స్ ప్రాజెక్టు ఆరోపణలు- వాస్తవాలు

- 2 లక్షల పైచిలుకు యువతకు నైపుణ్య శిక్షణ అందించి 64 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టు చూసి సైకోరెడ్డి ఓర్వలేకపోతున్నాడు.
- సీమెన్స్ స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో రూ.250 కోట్ల అవినీతి జరిగిందని అసత్య ఆరోపణలు చేస్తున్నాడు.
- సీమెన్స్, డిజైన్ టెక్, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనే మూడు సంస్థలు కలిపి ఈ ప్రాజెక్టు కోసం ట్రై పార్టీ అగ్రమెంటు చేసుకున్నాయి.
- ఇందులో రాష్ట్ర ప్రభుత్వ సంస్థ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వాటా కేవలం 10 శాతం మాత్రమే.
- మిగిలిన 90 శాతం వాటా సీమెన్స్ కంపెనీ భరిస్తుంది.
- రూ.2 లక్షల కోట్ల జగన్ రెడ్డి కుటుంబ అవినీతిని కపెట్టుకునేందుకు, ఆర్థికమాంధ్యం దిశగా పయనిస్తున్న రాష్ట్ర ఆర్థిక దుస్థితి నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే మాజీ ఐఏఎస్ అధికారి లక్ష్మీనారాయణపై, గంటా సుబ్బారావులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.
- ఆగష్టు, 2021 లో రాష్ట్ర వ్యాప్తంగా సీమెన్స్, డిజైన్ టెక్ లు నెలకొల్పిన 40 స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాల కాలేజీ యాజమాన్యాలు తమ శిక్షణా కేంద్రాలు అద్భుతంగా నడుస్తున్నాయని లేఖలు ఇస్తే డిసెంబర్, 2021 లో స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టు బోగస్ అని ఎఫ్.ఐ.ఆర్ ఏ విధంగా నమోదు చేస్తారు. ఇది కుట్ర కాక మరేంటి.
- కడప ఇడుపులపాయ ఎస్టేట్ సమీపానికి కూడా స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాన్ని తీసుకెళ్లిన ఘనత చంద్రబాబు నాయుడిది.
- ఎటువంటి రాజకీయ దురుద్దేశం, కక్షపూరిత దోరణి లేకుండా అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్న చంద్రబాబు నాయుడి సంకల్పానికి ఇది నిదర్శనం.
- యువతకు స్వర్ణయుగం అనేలా నైపుణ్యాభివృద్ధి, నిరుద్యోగ భృతి అందించే వేలాదిమంది తమ కాళ్లపై తాము నిలబడేలా చేసిన చంద్రబాబు నాయుడు, లోకేష్ లపై ఆరోపణలు చేయడం జగన్ రెడ్డి సైకోయిజానికి నిదర్శనం.

- స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ డబ్బులకు సంబంధించి, అగ్రిమెంట్ పరంగా, ఫిజికల్ వెరిఫికేషన్ పరంగా, వాల్యూయేషన్ పరంగా సీఐడీ తయారుచేసిన రిమాండ్ రిపోర్ట్ ఆసాంతం, ప్రభుత్వపెద్దల ఆదేశాలతో పథకం ప్రకారం కుట్రపూరితంగా తయారు చేశారు.

**షెల్ కంపెనీల ద్వారా రూ.250 కోట్లు దారిమళ్లించారని సిఐడీ ఆరోపిస్తోంది.**

- షెల్ కంపెనీలకు బదలాయించిన రూ.250 కోట్లు డిజైన్ టెక్ కంపెనీ ఖాతాకే తిరిగి చేరిందని రిమాండ్ రిపోర్ట్ పేజీనం-2లో రాశారు.
- డైరెక్టర్ జనరల్ ఆఫ్ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్సెస్ (డీజీజీఐ) వారు పన్ను ఎగవేతలకు సంబంధించి చేసిన దర్యాప్తులో డిజైన్ టెక్ కంపెనీ ఇన్ పుట్ ట్యాక్స్ క్రెడిట్ (cenvat) పొందడం కోసం, కొంతపన్నుఎగవేశారని డీజీజీఐ పూణెవారు కేసు ఫైల్ చేయడం జరిగింది.
- జీఎస్టీకి సంబంధించి రూ.7కోట్ల ట్యాక్స్ రిఫండ్స్ పొందడం కోసం డిజైన్ టెక్ కంపెనీవారు అలాచేశారని అనేక జాతీయ దినపత్రికల్లో వచ్చింది.
- కానీ, ఎక్కడా రూ.241కోట్లు ఆవిరయ్యాయని చెప్పలేదు.
- సీఐడీ వారికి పన్నుఎగవేతకు, డబ్బులు మింగేయడానికి తేడా తెలియదా?
- పన్నుఎగవేతకు సంబంధించిన ఒక విషయాన్ని తీసుకొచ్చి ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కు సీఐడీ అంటగడుతుంది.

**సిమెన్స్ వారు, డిజైన్ టెక్ వారు స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ కు అవసరమైన వస్తువులు, పరికరాలు, ఉపకరణాలు కూడా సరఫరా చేయకుండానే చేసినట్టుగా డబ్బంతా మింగేశారని సీఐడీ రిమాండ్ రిపోర్టు పేజీ నెం-19 లో రాసింది.**

- ఫిజికల్ వెరిఫికేషన్ చేయకుండా, కాలేజీలకు వెళ్లి పరిశీలించకుండా సీఐడీవారు ఎలా చెబుతారు.
- శరత్ అండ్ అసోసియేట్స్ ఫోరెన్సిక్ నివేదికలోని పేజీ నెం- 12లో, పాయింట్ (ఏ)లో సదరు శరత్ అండ్ అసోసియేట్స్ వారు తాము స్కిల్ డెవలప్ మెంట్ కు చెందిన 40 కేంద్రాల్లో ఫిజికల్ వెరిఫికేషన్ చేయలేదని స్పష్టంగా పేర్కొన్నారు.

- ఫోరెన్సిక్ ఆడిట్ సంస్థ ఎంపికకు సంబంధించిన టెండర్ లో ముందు ఫిజికల్ వెరిఫికేషన్ క్లాజ్ పెట్టి, తరువాత దాన్ని తొలగించినందునే తమకు ఫిజికల్ వెరిఫికేషన్ చేసే అవకాశం దక్కలేదని స్పష్టంగా చెప్పారు.
- రాష్ట్ర ప్రభుత్వం ఫిజికల్ వెరిఫికేషన్ వద్దన్నందుకే తాము చేయలేదని శరత్ అండ్ అసోసియేట్స్ ఆడిట్ రిపోర్ట్ చెబుతోంది.
- ప్రభుత్వం ఫిజికల్ వెరిఫికేషన్ చేయవద్దని ఎందుకు చెప్పింది?
- ఫిజికల్ వెరిఫికేషన్ జరిగితే ఈ ప్రభుత్వ బండారం ఎక్కడ బయటపడుతుందో, ఎక్కడ వారు పూయాలనుకున్న అవినీతిబురద పూయలేకపోతామో అన్న ఆలోచనతోనే అది వద్దన్నారా?

**సీమెన్స్ సంస్థ ఎటువంటి పరికరాలు అందించిందో కడప ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ స్టాక్ రిజిస్టర్ చూస్తే తెలుస్తుంది**

- ఒప్పందం ప్రకారం తాము పెట్టాల్సిన 90 శాతం పెట్టుబడికి గాను సిమెన్స్, డిజైన్ టెక్ వారు 40 కేంద్రాలకు సంబంధించిన అన్ని రకాల సాఫ్ట్ వేర్ మరియు అధునాతన పరికరాలను అందించడం జరిగింది.
- ఇదే విషయాన్ని 40 కాలేజీలు, విశ్వవిద్యాలయాల యాజమాన్యాలు లిఖితపూర్వకంగా దృవీకరించడమైనది.
- స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ వారికి 40 కాలేజీల యాజమాన్యాలు తాము సిమెన్స్, డిజైన్ టెక్ వారి నుంచి పొందిన వివిధ అధునాతన పరికరాలు, సాఫ్ట్ వేర్ మొ. లగు వాటిని స్టాక్ రిజిస్టర్ లలో పొందుపరిచి సంతకాలు చేసి మరి అందించడం జరిగింది.
- అంతేకాకుండా తమకు సిమెన్స్ వారి వద్ద నుంచి అందినటువంటి పరికరాలన్నీ అద్భుతంగా పనిచేస్తున్నాయని తమ కేంద్రాలలో విధ్యార్థులు సైతం మంచి శిక్షణ పొందుతున్నారని లిఖితపూర్వకంగా ఆగష్టు, 2021 లో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కు లేఖలు అందించడం జరిగింది.
- ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా జే.ఎన్.టి.యు.కే ఇంజనీరింగ్ కాలేజీ కాకినాడ, ఆంధ్ర యూనివర్శిటీ కాలేజీ విశాఖపట్నం, జీఎం.ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, జి. పుల్లారెడ్డి కాలేజీ, కర్నూలు వంటి ప్రతిష్టాత్మకమైన కళాశాలలే కాకుండా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సొంత

జిల్లా కడపలోని ఆయన ఇడుపులపాయ ఎస్టేట్ కు అతిసమీపంలో ఉన్న ట్రిబుల్ ఐటీ-ఇడుపులపాయ వారు కూడా తమ స్టాక్ రిజిస్టర్ లను, లేఖలను స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ వారికి అందించడం జరిగింది.

- ఈరోజున స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టుపై బురద జల్లుతున్న వైసీపీ నాయకులు ఎవరైనా వారికున్న అనుమానాలను ఇడుపలపాయ ట్రిబుల్ ఐటీకి వెళ్లి నివృతి చేసుకోవచ్చు.

## మొత్తం ప్రాజెక్ట్ కు సంబంధించిన వ్యయంపై ఎక్కడా ఎలాంటి క్రాస్ వెరిఫికేషన్ కూడా జరగలేదని కూడా రిమాండ్ రిపోర్ట్ లో చెప్పారు.

- క్రాస్ వెరిఫికేషన్ జరగకపోతే సెంట్రల్ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైనింగ్ (సీఐటీడీ) వారుఇచ్చిన నివేదిక సంగతేమిటి?
- స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ కు సంబంధించి ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు 05-12-2015న రాసిన లేఖ ఆధారంగా వాల్యూయేషన్ చేసినట్టు, మొత్తం వాల్యూ యేషన్ కరెక్టేనని సీఐటీడీ తన నివేదికలో చెప్పిన మాట వాస్తవం కాదా?.
- ప్రాజెక్టు కాస్ట్ కు సంబంధించి ఒక్కో క్లస్టర్ కు రూ.559కోట్ల రూపాయాల వాల్యూయేషన్ ప్రతిపాధన ఏదైతే ఉందో, ఆ వాల్యూయేషన్ మొత్తం నూటికి నూరుశాతం కరెక్ట్ అని వారు చెప్పలేదా?.
- సీఐటీడీ వారు వాల్యూయేషన్ చేశాక ఇచ్చిన రిపోర్ట్ లో....

| | |
|---|---|
| సాఫ్ట్ వేర్ కు సంబంధించి | రూ.247.78కోట్లు, |
| డిజిటల్ కోర్సెస్ కు | రూ.249.75కోట్లు, |
| హార్డ్ వేర్ కుసంబంధించి | రూ.48.48కోట్లు, |
| సర్వీసెస్ కుసంబంధించి | రూ.13.31కోట్లు, |

- మొత్తంగా రూ.559.33 కోట్ల వాల్యూయేషన్ మొత్తం కరెక్టేనని సీఐటీడీవారు చెప్పింది నిజం కాదా?.
- సీఐడీ ఆ రిపోర్ట్ చూసిఉంటే తన రిమాండ్ రిపోర్ట్ లో 'Without any basic cross checking' అని ఎలా రాస్తారు?

**ట్రైపార్ట్రేట్ అగ్రిమెంట్ లో సిమెన్స్ మరియు డిజైన్ టెక్ వారి 90శాతం నిధులకు సంబంధించి ఎటువంటి ప్రస్తావన లేదని సిఐడి రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.**

- సిఐడీ వారు ఆ అగ్రిమెంటు అనెగ్జర్స్ లో సిమెన్స్ మరియు డిజైన్ టెక్ వారు ఒకొక్క శిక్షణా కేంద్రంలో ఏఏ పరికరాలు ఎంతెంత మొత్తంలో ఏర్పాటు చేయాలన్న అంశాన్ని స్పష్టంగా పేర్కొన్నారు.
- అదే విధంగా ట్రైపార్ట్రేట్ అగ్రిమెంట్ కు కొనసాగింపుగా 04-12-2015న రూపొందిన వాల్యూయేషన్ అగ్రిమెంట్ లో స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ ఫండింగ్ కు సంబంధించి, ప్రతి క్లస్టర్ కు రూ.558కోట్ల వరకు ఖర్చవుతున్నట్లు, 6క్లస్టర్లు రాబోతున్నట్లు, ఈప్రాజెక్ట్ లో ప్రభుత్వ వాటా కేవలం 10శాతమేనని, మిగతా 90శాతం సిమెన్స్ వారిదేనని స్పష్టంగా పేర్కొన్నారు.
- ఆ అగ్రిమెంటుపై సంతకం చేసింది ప్రేమచంద్రారెడ్డి.
- గంటా సుబ్బారావు గారు కేవలం సాక్షి సంతకం మాత్రమే చేశారు.
- అటువంటి విలువైన అగ్రిమెంట్ ను సీఐడీ ఎందుకు తొక్కిపెట్టిందో ప్రజలకు చెప్పాలి.
- అన్నిఅంశాలు ఇంతస్పష్టంగా ఉంటే, సీఐడీ వాటన్నింటినీ తొక్కిపెట్టి జీవోనెం-4లో పేర్కొన్న నిబంధనలు పాటించలేదని సిఐడి ఎలా చెబుతుంది.
- **ప్రాజెక్ట్ మానిటరింగ్** కు గత ప్రభుత్వం జి.ఓ నం. 8 విడుదల చేసి ఒక ప్రత్యేక కమిటీ వేయడం జరిగింది,
- కానీ, సిఐడి అది వేయనట్టు నటిస్తూ స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ లో గంటా సుబ్బారావుగారు ఫెయిల్ అయ్యారని మరో నింద వేసింది.
- ప్రాజెక్ట్ మానిటరింగ్ బాధ్యత గంటా సుబ్బారావుగారి ఒక్కరిదేనా? లేక మానిటరింగ్ కమిటీదా?
- ఈ ప్రాజెక్టు ఎగ్జిక్యూషన్ లో అనేక మంది ఐఏఎస్ అధికారులు పాల్గొన్నారు.

మానిటరింగ్ కమిటి – ఇందులోని సభ్యులు

a. అజెయ్ జైన్ - ఐఏఎస్
b. రావత్ – ఐఏఎస్
c. ఎం. రవిచంద్రా రెడ్డి

d. గంటా సుబ్బారావు

e. ఉదయ లక్ష్మి

f. కె. లక్ష్మి నారాయణ

g. ప్రకాష్ తొలగి -సీమెన్స్

h. సచిన్ చౌగిలే –డిజైన్ టెక్

సెలక్షన్ కమిటీ లోని సభ్యులు

i. అజైయ్ జైన్ - ఐఏఎస్

j. రావత్ – ఐఏఎస్

a. గంటా సుబ్బారావు

b. ఉదయ లక్ష్మి

c. కె. లక్ష్మినారాయణ - ఐఏఎస్

- ప్రాజెక్టు ఎగ్జిక్యూషన్ లో పై అధికారులు పాల్గొన్నప్పటికీ కేవలం లక్ష్మీనారాయణను, గంటా సుబ్బారావులను టార్గెట్ చేయడం కేవలం రాజకీయ కక్ష్య సాధింపే.
- ప్రాజెక్ట్ మానిటరింగ్ కమిటీలో సీనియర్ ఐఏఎస్ అధికారులైన అజైన్ జైన్, షంషేర్ సింగ్ రావత్ లు ఉండగా సుబ్బారావు గారు మానిటరింగ్ చేయలేదని సీఐడీవారు నిందలెలా వేస్తారు?
- ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ లో రూ.241కోట్లు అన్యాక్రాంతం అయ్యాయన్న సీఐడీ వాదన నూటికి నూరుశాతం పచ్చిఅబద్ధం..అవాస్తవం.
- స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ డబ్బులకు సంబంధించి, అగ్రిమెంట్ పరంగా, ఫిజికల్ వెరిఫికేషన్ పరంగా, వాల్యూయేషన్ పరంగా సీఐడీ తయారుచేసిన నివేదిక ఆసాంతం తప్పుల తడిక. కుట్రపూరితంగా తయారు చేశారు.
- సీఐడీ తాడేపల్లి పెద్దలు ఆడమన్నట్లు ఆడుతూ, వారుచెప్పిన విధంగా రిపోర్ట్ తయారుచేసి, గంటాసుబ్బారావు, లక్ష్మీనారాయణ గార్ల పై కావాలనే బురదజల్లుతోంది.

## ప్రాజెక్టు అమలు

- 30.06.2015న ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, ఎస్.ఐ.ఎస్.డబ్ల్యు మరియు డిజైన్ టెక్ లు ట్రైపార్టీ అగ్రిమెంటు చేసుకోవడం జరిగింది.

- ఇతర రాష్ట్రాలలోని సిమెన్స్ ప్రాజెక్టులను పర్యవేక్షించేందుకు, రాష్ట్రంలో సిమెన్స్ ప్రాజెక్టు కింద నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు రెండు కమిటీలను ఏర్పాటు చేస్తూ 05-10-2015న G.O.Ms No.8 విడుదల చేసింది.
- 2015 నవంబర్ 5, 6 తేదీలలో రాష్ట్ర బృందం గుజరాత్ లోని సిమెన్స్ కేంద్రాలను సందర్శించి, కేంద్రాలపై సమగ్ర అధ్యయనం చేసి ఆ బృందం నివేదికను సమర్పించింది. (కమిటీ సభ్యులు : శ్రీ ఎల్. ప్రేమ్‌చంద్రారెడ్డి, ఐఏఎస్, కార్యదర్శి నైపుణ్యాభివృద్ధి శాఖ, శ్రీమతి కె. సునీత ఐఏఎస్ ఫైనాన్స్ డిపార్టుమెంట్, కె. లక్ష్మీనారాయణ డైరెక్టర్ పీఎస్, ఎస్టీసీ డాక్టర్ ఘంటా సుబ్బారావు ఎస్పీ ఎల్ సెక్రటరీ స్కిల్ డెవలప్ మెంట్)
- 7-11-2015 న కమిటీ నివేదికను ప్రభుత్వానికి సమర్పించి పీఎస్ఎస్ డిసి నిధులు విడుదల చేయాలని సిఫార్సు చేసింది.
- 5 డిసెంబర్ 2015 న APSPDCL మరియు Design Tech. మధ్య చెల్లింపుల కోసం మరో అదనపు ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఒప్పందం ప్రకారం డిసెంబర్ 5న 50% (రూ.330 కోట్లు+పన్నులు) విడుదల చేయాలి. మిగిలిన 50% ఇండిపెండెంట్ థార్డ్ పార్టీ ప్రాజెక్టు పనితీరుపై ఇచ్చిన నివేదికను బట్టి ప్రభుత్వం సంతృప్తి చెందిన యెడల పే చేయాలి. అయితే, రెండవ చెల్లింపు 25 డిసెంబర్ 2015 కు ముందు చెల్లించాలి.

| క్ర.స | తేది | చెల్లించిన మొత్తం (కోట్లలో) |
|---|---|---|
| 1 | ఏ.పీ.ఎస్.ఎస్.డి.సి 05-12-2015 న డిజైన్ టెక్ కు చెల్లించింది. | రూ. 185.00 |
| 2 | ఏ.పీ.ఎస్.ఎస్.డి.సి 29.01-2016 న డిజైన్ టెక్ కు చెల్లించింది. | రూ.85 కోట్లు |
| 3 | ఏ.పీ.ఎస్.ఎస్.డి.సి 11-03-2016 న డిజైన్ టెక్ కు చెల్లించింది. | రూ.67 కోట్లు |
| 4 | ఏ.పీ.ఎస్.ఎస్.డి.సి 31-03-2016 న డిజైన్ టెక్ కు చెల్లించింది | రూ.34.30 కోట్లు |
| | మొత్తం | 371.30 |

## స్కిల్లర్ సంస్థ పన్ను ఎగ్గొడితే, దానికి గత ప్రభుత్వానికి, చంద్రబాబు నాయుడు గారికి ఏం సంబంధం?

- స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాలకు పరికరాలు ఏర్పాటు చేయడం కోసం డిజైన్ టెక్ సంస్థ స్కిల్లర్ అనే మరో సంస్థతో ఒప్పందం చేసుకుంది.
- సదరు స్కిల్లర్ సంస్థ, కొన్ని కంపెనీల నుంచి వస్తువులు సేకరించే క్రమంలో తప్పుడు ఇన్ వాయిస్ లు సృష్టించి, జీఎస్టీ పన్నులు ఎగ్గొట్టారనే ఆరోపణలు ఎదుర్కొంటోంది.
- ఏదో ఒక కంపెనీ వారి స్వలాభం కోసం పన్ను ఎగ్గొడితే, దానికి గత ప్రభుత్వంకు, చంద్రబాబు సంబంధమేంటో సైకోరెడ్డి సమాధానం చెప్పాలి.
- ఇది కేవలం పన్ను ఎగవేతకు సంబంధించిన అంశం.
- అదే విషయాన్ని జీఎస్టీ డిపార్ట్ మెంట్ వారు, ఈడీలు కూడా ధృవీకరించారు.
- ఒక పన్ను ఎగవేత అంశాన్ని భారీ కుంభకోణం అన్నట్టు చిత్రీకరించి లక్షమందికి ఉపాధి కల్పిస్తున్న ఒక ప్రాజెక్టును నాశనం చేస్తున్నారు.
- ఒక దుకాణంలో మనం ఒక వస్తువు కొంటే ఆ దుకాణం యజమాని ఆ తర్వాత వస్తువుపై కట్టాల్సిన పన్ను ఎగ్గొడితే అది వస్తువు కొన్న వినియోగదారుడికి ఏం సంబంధం.
- ఈ స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టు విషయంగా జరిగింది కూడా అదే.

******